తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
పేజీలు : 08
సోమవారం
26 ఆగస్ట్ 2024



## అనాథలకు, నిరాశ్రయులకు
# స్కై అన్నదానం

హైదరాబాద్ (జనంసాక్షి) : ఆకలితో అలమటిస్తూ అనాథలు, నిరాశ్రయులు ఎందరో రాష్ట్ర రాజధాని మహానగరం భాగ్యనగరం రోడ్ల పక్కన ఫుట్‌పాత్‌ల మీద జీవనం సాగిస్తున్నారు. ఆకలితో అలమటిస్తున్న నిరాశ్రయులు, అనాథలు, అభాగ్యులను గుర్తించి వారికీ ఆహారం అందించామని స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ వై సంజీవకుమార్ తెలిపారు. క్రమం తప్పకుండా నిర్విరామంగా కొనసాగిస్తున్న అన్నదాన కార్యక్రమాలు ఆదివారం 259వ అన్నదాన కార్యక్రమానికి చేరుకుంది. అనాథలను, నిరాశ్రయులను గుర్తించి వారికి ఆశ్రయం కలిపించి, ఆహారం, వైద్యం, బట్టలు అందించింది వారి జీవితం వాళ్ళు బ్రతికేలా ప్రభుత్వం ప్రత్యేక శాఖను ఏర్పాటు చేసి చిన్నతరహా కుటీరపరిశ్రమలు నెలకొల్పి స్వయం ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని. సేవాసభ్యులు అఖిల్, హరీష్, సాయిరాం, సాయితేజ, ఆర్.లోకేష్ తదితరులు పాల్గొన్నారు.





## హైడ్రా కమిషనర్ గారూ..
# కాస్త కన్నేయండీ..!!

### శేరిలింగంపల్లిలో తారుమారైన రాజావారి చేపల చెరువు కథ



- వామ్మో... నగరం నడిబొడ్డున 'వెయ్యి'కోట్ల ప్రభుత్వ భూమికి ఎసరు?
- రికార్డులు స్పష్టం చేస్తున్నా.. ప్రత్యక్ష ఆనవాళ్లు కనిపిస్తున్నా పట్టించుకోని రెవెన్యూ అధికారులు
- ఇంతకీ 'ఈదులకుంట'ని మింగింది ఎవరు..?

'తెలుగు సినిమా చరిత్రలో కొంతమంది మేధావులను ఆలోచింపజేస్తూ... మరి కొంతమంది అధికారులకు పరోక్షంగా ముచ్చెమటలు పట్టించిన సినిమా పేరు 'రాజావారి చేపల చెరువు'. లేని చెరువును రికార్డులలో సృష్టించడంకోసం వివిధ విభాగాల అధికారులు పడిన ఆపసోపాలు అన్నీ ఇన్నీ గావు'. పేరుకు సినిమానే అయినా అందులోని అధికారులు వ్యవహరించినతీరు ఎన్నో ఆలోచనలకు... అక్రమాలు కొనసాగే తీరుకు అద్దం పడుతూ పెనుసంచలనాన్నే సృష్టించింది!! సినిమా కథను రివర్స్ చేస్తే... సరిగ్గా అతికినట్టు సరిపోయే సినిమా కానీ సినిమాయే శేరిలింగంపల్లిలోని 'ఈదులకుంట చెరువు' యథార్థగాథ!!
శేరిలింగంపల్లి (జనంసాక్షి):

మెయిన్‌లో..

# నిత్య పరిశోధకులుగా పనిచేయాలి

### బిట్స్ ఫిలానీ విల్స్ పట్టాలు అందుకున్న వృత్తివిద్యా నిపుణులు




జవహర్ నగర్ ఆగస్టు 25: (జనంసాక్షి) : శిక్షణ పూర్తిచేసుకున్న 7800మంది గ్రాడ్యుయేట్స్ 'ప్రొఫెసర్ అనిల్ సహస్రబుధే ఎగ్జిక్యూటీవ్ కమిటీ ఛైర్మన్, నేషనల్ అసెస్మెంట్ జవహర్ నగర్ కార్పొరేషన్ లోని బిట్సిఫిలానీ క్యాంపస్లో విల్స్ మెటావర్స్లో వృత్తివిద్య శిక్షణను పూర్తిచేసుకున్న పట్టాదారులకు ఆదివారం గ్రాడ్యుయేషన్ పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనిల్ సహస్రబుధే హాజరై మాట్లాడుతూ మారుతున్న యంత్రికరణ ప్రపంచంలో జ్ఞానానికి తోడు నైపున్యతను జోడిస్తే సాధించలేనిదంటూ ఉండదని అన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న గ్రాడ్యుయేట్స్ వాస్తవ ప్రపంచ సవాళ్ళను ఎదుర్కొనేలా సన్నద్ధమవ్వాలని, విల్లో విద్యనభ్యసించిన వారు ప్రపంచంలోని బహుళ కంపెనీలో ముఖ్య భూమిక పోషిస్తున్నారని పేర్కొన్నారు. "ఈరోజు మీ రోజు విజయమని' గ్రాడ్యుయేట్స్ నిత్య పరిశోధకులుగా పనిచేయాలని బిట్స్ ఫిలానీ ఛాన్సలర్ కుమార్ మంగళం బిర్లా వర్చువల్ గా మాట్లాడారు. శిక్షణ పూర్తి చేసుకున్న గ్రాడ్యుయేట్స్కు పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సస్కియా లోయర్ డిప్యూటీ వైస్ ఛాన్సిలర్, ఇంటర్నేషనల్ ఎంగేజ్ మెంట్ ఆర్ఎంఐటీ యూనివర్సిటీ, బిట్స్ వైస్ ఛాన్సిలర్ రామ్ గోపాల్ రావ్ , బిట్స్ ఫిలానీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ నేషనల్ అవార్డుకు ఎంపికైన ప్రదీప్



చేవెళ్ల, ఆగస్టు 25 (జనంసాక్షి) మహనీయుల అడుగుజాడల్లో నడిచి వారి ఆశయ సాధనకు కృషి చేయాలని బీఎస్ఏ జాతీయ అధ్యక్షుడు, అవార్డు సెలక్షన్ నేషనల్ కమిటీ ఛైర్మన్ నల్లా రాధాకృష్ణ అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని ఇబ్రహీంపల్లి గ్రామానికి చెందిన ఎ. ప్రదీప్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డుకు ఎంపికయ్యారు. ఆదివారం నగరంలో అవార్డు నేషనల్ కమిటీ ఛైర్మన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత ఎ ప్రదీప్ మాట్లాడుతూ...అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహనీయులు అంబేద్కర్ అని, రాజ్యాంగంలో అన్ని వర్గాల ప్రజలకు హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్‌కే దక్కిందన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు రావడానికి కృషి చేసిన పెద్దలకు రుణపడి ఉంటానని, వారి నమ్మకాలను వమ్ము చేయకుండా అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తానని చెప్పారు. ప్రదీప్ కు అవార్డు రావడంతో చేవెళ్ల సహకార సంఘం డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి అభినందించారు.

# గబ్బిలాలపేటలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు

## ముఖ్య అతిథులుగా మేయర్ శాంతి కోటేష్ గౌడ్



**జవహర్‌నగర్ ఆగస్టు 25 (జనంసాక్షి) :** జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18వ డివిజన్, గబ్బిలాలపేటలో ఆదివారం శ్రావణమాసంలో వైభవంగా బోనాల పండుగ గబ్బిలాలపేట వ్యవస్థాపకులు తూరుగొండ రామన్న కరాటే రాజు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. నల్ల పోచమ్మ, ఎల్లమ్మ గ్రామ దేవతలను దర్శించుకుని బోనాలు సమర్పించి పూజలు నిర్వహించారు, ప్రత్యేక ఆహ్వానితులుగా మేయర్ శాంతి కోటేష్ గౌడ్, పాల్గొన్నారు గబ్బిలలాపేట వ్యవస్థాపకులు తురుగొండ రామన్న, కరాటే రాజు, ఆధ్వర్యంలో అమ్మవారికి పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. మేయర్ శాంతి కోటేష్ గౌడ్ తురుగొండ రామన్న మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు మన గబ్బిలాలపేట వాసులపై జవహర్ నగర్ ప్రజలందరి మీద ఉండాలని అమ్మవారు చల్లని దీవెనలు ప్రతి ఒక్కరి మీద ఉంచాలని బోనాల పండుగకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, వారి సహాయ సహకారాలు అందించారని, భారీ ఎత్తులో కార్యక్రమాన్ని జరుపుకొనుటకు సహకరించిన కాలనీ వాసులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. అంతేకాకుండా రాబోయే రోజుల్లో బోనాల పండుగ అత్యంత వైభవోపేతంగా నిర్వహించుటకు ప్రణాళిక రూపకల్పన చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు మల్లేష్, శాగ. రాజ్ కుమార్,చింత ఎల్లేష్, శాగ. వెంకటేష్, డాక్టర్ శ్రీనివాస్,కొమురయ్య కిరణ్,నాగేష్, స్వామి, శ్రీనివాస్ నర్సింహా కటింగ్ షాప్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# చిత్రపురి కాలనీలో అనుమతులు లేని 225 రో హౌజ్‌లను కూల్చి వేస్తాం

**రాజేంద్రనగర్, ఆగస్టు25(జనం సాక్షి) :** చిత్రపూరి కాలనీ లో నిర్మించిన 220 రో హౌజ్ లకు (విల్లాలకు) నిర్మాణ అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టడం చట్టరీత్యా నేరమని మణికొండ మున్సిపాలిటీ అధికారులు పేర్కొన్నారు. జిఓ నెంబర్ 658 ప్రకారం లో హౌజెస్ నిర్మాణాలు చేయకూడదని, జి౦1అనుమతులు పొంది అక్రమంగా జి౦2 నిర్మాణాలు చేపట్టడంపై వివరణ ఇవ్వాలని, అధికారులు రోజెస్ యజమానులకు నోటీసులు జారీ చేశారు. వివరణ కోసం 15 రోజుల గడువులో ఇవ్వాలని లేనిచో ఎట్టి పరిస్థితుల్లోనైనా కూల్చి వేస్తామని హెచ్చరించారు.

# బాధిత కుటుంబానికి అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



**కొడంగల్ ఆగస్టు25(జనం సాక్షి) :** కొడంగల్ మున్సిపల్ పరిధిలోని పాత కొడంగల్ తండాలో ఒక నిరుపేద కుటుంబంలో రుకీ బాయ్ మరణించింది. ఈ విషయం తెలుసుకొని కొడంగల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ కుటుంబానికి అంత్యక్రియలకు ఆర్థిక సాయం చేశారు. అక్కడ స్థానిక కౌన్సిలర్ శంకర్ నాయక్ సూచించడంతో బాధిత కుటుంబానికి అందజేశారు.

# నర్ల సురేష్‌కు ఐకాన్ అవార్డు



**అల్వాల్, ఆగస్ట్ 25 (జనం సాక్షి) :** అల్వాల్ మచ్చ బొల్లారంలోని సురేష్ సేవా సమితి వ్యవస్థాపక చైర్మన్ నర్ల సురేష్ గత 24 సంవత్సరాల నుండి చేస్తున్న సేవలను గుర్తించి పినాకిని యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు మురళి మోహన్ రాజు ఐకాన్ అవార్డు ఎంపిక చేశారు మాజీ స్పీకర్ మధుసూదనాచారి చేతుల మీదుగా శ్రీ త్యాగరాయ గాన సభ చిక్కడపల్లి లో నర్ల సురేష్ గారికి అందజేశారు ఈ కార్యక్రమంలో పినాకిని యూత్ అసోసియేషన్ సభ్యులు వివిధ రంగాల కళాకారులు ప్రముఖులు పాల్గొన్నారు

# రూ.25 వేలు అందజేసిన పదవ తరగతి మిత్రులు



**కుల్కచర్ల, ఆగస్టు 25 (జనం సాక్షి):** పదవ తరగతి వరకు కలసి చదువుకొని అనారోగ్యంతో మృతిచెందిన చిన్ననాటి మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు తోటి మిత్రులు. పూర్తి వివరాలు.. కుల్కచర్ల మండల పరిధిలోని దాస్యనాయక్ తండా గ్రామపంచాయతీకి చెందిన చందర్ ముజాహిద్ పూర్ జెడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలో 2004-2005 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివారు. అయితే గోవిందు అనారోగ్యంతో మృతి చెందిన విషయం స్నేహితులు తెలుసుకుని వారి వంతు సహాయంగా రూ.25 వేలు అందజేసి శభాష్ అనిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో చిన్ననాటి మిత్రులు యాదయ్య, గోవింద్, తులసి రామ్, బాల్ సింగ్, రమేష్, సతీష్ తదితరులు ఉన్నారు.

# సాయినగర్ కాలనీలో శ్రీ రేణుకా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన



**అల్వాల్, ఆగస్ట్ 25 (జనం సాక్షి) :** అల్వాల్ లోని శ్రీ సాయి నగర్ కాలనీ మెయిన్ రోడ్డు లో శ్రీ రేణుకా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఆదివారం కన్నుల పండువగా సాగింది. సాయినగర్ లో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయం లో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ అత్యంత ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల సందర్భంగా అమ్మ వారిని తెలంగాణా రాష్ట్ర యంబీసీ డెవలప్ మెంట్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్ర్యమంలో ఆలయ నిర్మాణ బాధ్యులు ఎ. పవన్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, నరేందర్, డప్పు రాజు, గణేష్, సతీష్, రేవంత్ రెడ్డి, యన్.శ్రీనివాసులు, బి. సూర్యప్రకాష్ రెడ్డి, రాజూ భాయ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత్‌నగర్ కాలనీ నూతన వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నిక



**రాజేంద్రనగర్,ఆగస్టు25(జనంసాక్షి)** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ కాలనీ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నికయ్యారు. వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఆర్. చక్రవర్తి, ఉపాధ్యక్షులుగా హరినాథ్ చౌదరి, మధు సూధన్ రెడ్డి, తిరుమలేష్ గౌడ్, అనిల్ మొరే, జి.సంధ్య, కార్యదర్శి విజయ్ ఠాకూర్, సంయుక్త కార్యదర్శి భరత్ ప్రియ చారి, సత్యనారాయణ రెడ్డి,సనీత రెడ్డి, కోశాధికారి శ్రీధర్ రెడ్డి, సహాయ కోశాధికారి విజయ పద్మభూషణ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్, సలహాదారులు, న్యాయ సలహాదారులు గా పలువురిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఆర్. చక్రవర్తి మాట్లాడుతూ నూతన అసోసియేషన్ గా తనను నియమించిన అసోసియేషన్ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రశాంత్ నగర్ కాలనీలో సమస్యలు పరిష్కరించే విధంగా అందరి ఏకాభిప్రాయంతో ముందుకు తీసుకువెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

# రిజర్వేషన్‌ల పితామహుడు బి.పి మండల్ జయంతి వేడుకలు



**కొడంగల్ ఆగస్టు25(జనం సాక్షి) :** కోడంగల్ పట్టణ కేంద్రంలో బిందెశ్వరి ప్రసాద్ 106వ జయంతి పురస్కరించుకొని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఆదేశానుసారంగా పట్టణ కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా న్యాయవాది బీసీ సంఘం నాయకుడు బి.వెంకటయ్య ముదిరాజ్, కొడంగల్ తాలూకా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మన్నె. బస్వరాజ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఓబీసీలు రిజర్వేషన్ ఫలాలు బీసీలకు అందుతున్నాయి అంటే దానికి ప్రధాన కారణం బిపి అని వారి సేవలను కొనియాడారు. బీసీలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కేవలం ఓటు వేసే యంత్రాలుగానే చూస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టసభలలో రిజర్వేషన్లు పెట్టాలని, జనాభా దామాషా ప్రకారం బడ్జెట్లో నిధులు కేటాయించాలని, కేంద్ర మంత్రివర్గంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని గత 40 సంవత్సరాలుగా ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో పలు బీసీ సంఘాలు పోరాటం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దురదృష్టకరం అన్నారు. కుల గణన చేసిన తర్వాతనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు అరిగే ఓం ప్రకాష్, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్, చిట్లపల్లి పకీరయ్య గౌడ్, రుద్రారం నరసయ్య గౌడ్, యాలల నర్సింలు యాదవ్, శ్రీకాంత్ గౌడ్, కావాలి రాములు, తదితరులు పాల్గొన్నారు.



# కట్ట మైసమ్మ ఆలయ నూతన కమిటీ ఎన్నిక

## గౌరవ అద్యక్షులు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్



**తాండూరు అగస్టు 25(జనంసాక్షి)** పట్టణంలోని ఆదర్శనగర్ పాతకుంటలో కోలువుదీరిన శ్రీ కట్ట మైసమ్మ ఆలయ నూతన కమిటిని సభ్యుల సమక్షంలో నియమించారు. ఆదివారం ఆలయ ప్రాంగణంలో నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ కమిటి గౌర అధ్యక్షులు గా తాండూరు మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్, అధ్యక్షులుగా బీ. రమేష్, ఉపాధ్యక్షులుగా నవీన్ (కంఠం), ప్రధాన కార్యదర్శిగా కె. వేణుగోపాల్, ఉప కార్యదర్శిగా కె.నర్సింలు, కోశాధికారిగా ఈ.అంజిలయ్య, టీ.రాములు, ఎగ్జిక్యూటీవ్ మెంబర్లుగా జే.సుధాకర్, ఎస్. సుధాకర్, పట్నం రమేష్, రాజేష్, కె. కృష్ణ, నాగప్ప, వెంకటప్ప, బెజ్జ రమేష్, పాపయ్య, ఆనంద్ సేట్, యాదగిరి రెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ అమ్మ వారి ఆశీస్సులతో ఆలయ అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని తెలిపారు.

# నిరంతరం వైద్య సేవలందిస్తున్న జన విజ్ఞాన వేదికకు అభినందనలు

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి • జెవివి 9వ వార్షికోత్సవం సందర్భంగా "మెగా మెడికల్ క్యాంప్"**



**కాప్రా, ఆగస్టు 25 (జనంసాక్షి)**

పేద ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందించడం సంతోషకరమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. జన విజ్ఞాన వేదిక కాప్రా మండలం కమిటీ ఆధ్వర్యంలో చక్రిపురంలోని "శ్రీ చక్రి విద్యా నికేతన్" స్కూల్ లో ప్రతినెల నిర్వహిస్తున్న బీపీ, షుగర్ మెడికల్ క్యాంపు 9వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం జెవివి రాష్ట్ర నాయకులు ఎం.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. గత తొమ్మిది సంవత్సరాలుగా నిరంతరం వైద్య సేవలు నిర్వహిస్తున్న జన విజ్ఞాన వేదిక ను అభినందించారు. కరానో సమయంలో కూడా నిరంతర సేవలో విజయవంతంగా అందజేయడం అభినదనియం. ఇలాంటి వైద్య శిబిరాల నిర్వహణకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. గతంలో నేను ఎమ్మెల్యేగా లేకపోయినా, ప్రస్తుతం నేను ఎమ్మెల్యేగా ఉన్నా, నా వంతు సహకారం, ఎల్లప్పుడూ జన విజ్ఞాన వేదికకు ఉంటుందని అన్నారు. వైద్య శిబిరంలో నిరంతరం వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్లను, వాలంటీర్లను అభినందించి. అనంతరం వారికి ప్రశంస పత్రాలు అందజేశారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఉచిత వైద్య శిబిరానికి తన వంతు సహాయ సహకారం అందిస్తూ, ఎంతోమంది ఎంబిబిఎస్ విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు



తెలిపారు. అనంతరం నీట్ 2024 వైద్య విద్య ప్రవేశ పరీక్షలో ఆల్ ఇండియా స్థాయిలో 4924 ర్యాంక్ తెలంగాణ రాష్ట్ర స్థాయిలో 93వ ర్యాంక్ సాధించి, అత్యున్నత ప్రదర్శన కనబరిచిన నాగార్జున నగర్ కాలనీకి చెందిన పిట్టల నాగరాజు, శశికళ దంపతుల కుమార్తె అయిన పిట్టల సంజనని ఘనంగా సన్మానించి, తమ వంతుగా ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. అంతకుముందు వైద్య శిబిరంలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక మేడ్చల్ జిల్లా గౌరవ అధ్యక్షులు పిట్టల నాగరాజు, కోశాధికారి జెన్ని, మాజీ కార్పొరేటర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్త రామారావు, మహిపాల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శివగౌడ్, వేమూరి మహేష్ గౌడ్, జన విజ్ఞాన వేదిక నాయకులు సోమయ్యచారి, అండాలి, దుర్గాచారి, వెంకయ్య, జి.కరుణాకర్ రెడ్డి, నాగేశ్వరరావు, వెంకట్రామయ్య, శివప్రసాద్, శివ శంకర్ రెడ్డి, శ్రవణ్, మధుసూదన్, ఎంఎల్ చౌదరి, వెంకటరమణ, శేషు, స్పందన, సంజన, పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ సభ్యులు సిహెచ్ వరప్రసాద్, చందన్ రాజు, ఉదయ భాస్కర్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.











## ఎంపీ ఆర్ కృష్ణయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్టీసీ ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు



**మోమిన్‌పేట ఆగస్టు 25 (జనం సాక్షి) :** బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య ను మర్యాదపూర్వకంగా గ్రేటర్ హైదరాబాద్ ఆర్టీసీ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఆయన నివాసంలో కలిసి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆర్టీసీ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం జోనల్ కమిటీ కార్యదర్శి మాణేయ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం పార్లమెంటులో పోరాడాలని ఆర్టీసీ ఎస్టీ ఎస్సీ ఉద్యోగులకు రక్షణ కల్పించాలని మహిళా ఉద్యోగులకు మెటర్నటి సెలవులు పెంచాలని ప్రతి ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఆర్ కృష్ణయ్యను కోరియాలు దీనికి ఆయన సానుకూలంగా స్పందించారు

## శ్రీ మల్లికార్జునస్వామి దేవస్థానం దుర్గంచెరువు ధర్మకర్తల నియమాకానికి దరఖాస్తులు ఆహ్వానం

**మోమిన్ పేట ఆగస్టు 25 (జనంసాక్షి) :** మోమిన్ పేట మండలంలోని దుర్గం చెరువు గ్రామంలో ఉన్న శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయానికి ధర్మకర్త మండలి నియామకానికి దరఖాస్తులు చేసుకోవాలని దేవాదాయ శాఖ అధికారి నరేందర్ సూచించారు వికారాబాద్ నియోజకవర్గంలోని మోమిన్ పెట్ మండలం దుర్గం చెరువు గ్రామంలో ఉన్న శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి నియమకము నకు దేవదాయ ధర్మాదాయ శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది ఆసక్తి గల వారు శ్రీయుత సహాయ కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ రంగారెడ్డి జిల్లా గారికి 20 రోజుల లోపు దరఖాస్తు చేసుకోవాలని శ్రీయుత ఉప కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ హైదారాబాద్ గారు ఉత్తర్వుల మేరకు అసక్తి ఉన్నవారు 20 రోజుల్లోపు దరఖాస్తులు దేవాదయ ధర్మాదాయ శాఖ అధికారి టి నరేందర్ చేసుకోవాలని ఆయన సూచించారు

## డిప్యూటీ మేయర్‌కు వినోబానగర్‌వాసుల విజ్ఞప్తులు



**హైదరాబాద్ (జనంసాక్షి) :** తార్నాక డివిజన్‌లోని వినోబానగర్ బస్తీవాసులు గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయుసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డిలను వారి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినోబానగర్ బస్తీ ఎదుర్కొంటున్న పలు సమస్యల మీద వివరించారు. శ్మశాన వాటిక అభివృధి, రోడ్డు వైండింగ్ విస్తరణ, పెండింగ్‌లో ఉన్న రోడ్డులను పూర్తి చేయాలని కోరారు. డిప్యూటీ స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్, మహేష్, జయా, నర్సింగ్ రావు, రవీందర్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు



**మొయినాబాద్,24(జనం సాక్షి) :** మండల పరిధిలోని ఆయా పాఠశాలలల్లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించార మండల పరిధిలోని హిమాయత్నగర్, అజీజ్నగర్, అమ్లాపూర్ ఆయా గ్రామాల్లో గల పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో ఉపాధ్యాయులు చిన్నారులను వారి వారి తల్లిదండ్రులచే రాధాకృష్ణా వేషాలు వేయించి పాఠశాల్లో నృత్యాలు చేయించారు. దీంతో పలువురిని ఆకట్టుకున్నాయి.

## జిల్లా బీసీ యువజన సంఘం ప్రధాన కార్యదర్శిగా వడ్ల సంగమేశ్వర్

**మర్పల్లి ఆగస్టు 25 (జనం సాక్షి)** వికారాబాద్ జిల్లా బీసీ యువజన సంఘం ప్రధాన కార్యదర్శిగా మండల పరిధిలోని ఘనాపూర్ గ్రామానికి చెందిన వడ్ల సంగమేశ్వర్ ను నియమించారు. ఆదివారం ఆయన జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య చేతులు మీదుగా ఆయన నివాసంలో నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా సంగమేశ్వర్ మాట్లాడుతూ జిల్లాలో బీసీ ఉద్యమాన్ని బలోపితం చేసేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగరణ చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో శేఖర్, మల్లేష్, అంజి, తదితరులు పాల్గొన్నారు.



# హైడ్రాతో గులాబీ అక్రమార్కుల హడల్

**గత పదేండ్లలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా చెరువులు, కుంటలు కబ్జాకు గురైనట్టు ఎప్పుడూ కాలేదంటే అతిశయోక్తి కాదు అబద్ధం అంతకంటే కాదు. ఇక రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహానగరంలోనైతే ఈ పరిస్థితి మరీ దారుణంగా తయారు అయింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇష్టారాజ్యంగా చెరువులు, కుంటల కబ్జాలు జరిగాయన్న విషయం చిన్న పిల్లలను అడిగినా చేప్పే పరిస్థితి ఉన్నది.**

గతేడాది డిసెంబర్‌లో తెలంగాణలో అధికార పగ్గాలు చేపట్టిన రేవంత్ సర్కారు, కేసీఆర్ హయాంలో అవకతవకలను ఒక్కటొక్కటిగా వెలికి తీస్తూ అడుగులు వేస్తున్నది. తొలుత కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ అంశం.. తాజాగా 'హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) చర్యలతో రాజధాని హైదరాబాద్‌లోని చెరువుల్లో ఆక్రమణలపై ప్రభుత్వం చాలా ధ్రుడ సంకల్పంతో ముందుకు వెళుతున్నది. ఇప్పటికే హైడ్రా అధికారులు హైదరాబాద్ పరిధిలోని అనేక ప్రదేశాలలోని ప్రభుత్వ భూములు, చెరువులు, పార్కులు, లే అవుట్లలో సామాజిక అవసరాల కోసం కేటాయించిన స్థలాలు, పరిశ్రమల శాఖకు చెందిన స్థలాల్లోని అక్రమ భవనాలను కూల్చుతున్నారు. చట్టాల పరిధిలో పనిచేస్తూ, చట్టాలను తోసిపుచ్చి నిర్మించిన అనేక భవనాలను బుల్డోజర్లతో కూల్చేస్తూ ఆక్రమణలకు గురైన చెరువులు, పార్కులు, ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవడం సర్వత్రా సంతోషకరమైన అంశం.

గత వారం రోజులుగా హైడ్రా అధికారులు చేపట్టిన ఈ కార్యక్రమంతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. హైడ్రా వేగం చూసే జన్వాడ ఫాంహౌస్ కేసులో మాజీ కేటీఆర్ తన బినామీ వ్యక్తి(పేరుకే లీజుకు తీసుకున్న అని చెప్పారు)తో హైకోర్టును ఆశ్రయించినా అక్కడేం ఊరట కల్గలేదు. ఇక ప్రముఖ సినీ నటుడు తుమ్మిడికుంట చెరువును కబ్జా చేసి కట్టిన ఎన్ కన్వెన్షన్ కూల్చివేడయం సాహసోసేతమైన చర్యగా అభివర్ణించ వచ్చు. ఈ రోజు సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ చెరువులు, కుంటలు ఆక్రమించి నిర్మించిన కట్టడాలు తన మిత్రులవైనా విడిచిపెట్టేది లేదని చెప్పడం స్వాగతనీయం. హైడ్రాకు స్వయంప్రతిపత్తి కల్పించి ఆ సంస్థ కమిషనర్‌గా ఏవీ రంగనాథ్‌ను నియమించిన ప్రభుత్వం, చాలా మంచి పని చేసిందని చెప్పవచ్చు. ఆయనకు మంచి సిన్సియర్ అధికారి అని పోలీసు డిపార్టుమెంటులో పేరుంది. అందుకే, అన్యాక్రాంతమైన భూములను రక్షిస్తూ అక్రమార్కులు, విక్రమార్కుల గుండెల్లో ఆయన రైళ్ళను పరిగెత్తిస్తున్నారు. ఆ సంస్థ స్వతంత్రంగా పనిచేసే అవకాశాన్ని కల్పించి, రాజకీయ విమర్శలు రాకుండా జాగ్రత్తపడుతోంది. ఇదే సమయంలో గత పదేళ్ల కాలంలో తమ ప్రాంతాలలో జలసిరితో కళకళలాడిన చెరువులు, కుంటలను పూడ్చి అక్రమ నిర్మాణాలు చేపట్టిన బీఆర్ఎస్ నేతల అక్రమాలను బయటపెట్టటమే హైడ్రా లక్ష్యమని, వారు చెరపట్టిన ప్రభుత్వ భూములు, చెరువు శిఖం భూముల కబ్జాల అంతు చూడాలని కూడా సామాజిక, పర్యావరణ వేత్తలు బలంగా కోరుకుంటున్నారు. గతంలో అక్రమ నిర్మాణాలపై కేసీఆర్ ప్రభుత్వం చెప్పిన మాటలు నీటి మూటలుగా మిగిలిపోగా, రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం.. పార్టీలు, వర్గాలకు అతీతంగా ప్రభుత్వ భూములను చెరబట్టిన వారి పీచమణచటమనే పనిని మొదలు పెట్టి తన నిబద్ధతను చాటుకుంటోందనే ప్రశంసలు తెలంగాణ ప్రజానీకం నుంచి వెల్లువెత్తుతున్నాయి. అయితే, విపక్ష బీఆర్ఎస్ నేతలు మాత్రం హైడ్రా తమ పార్టీ నేతలను భయభ్రాంతులకు గురిచేయటమే లక్ష్యంగా పనిచేస్తోందని విమర్శలకు దిగుతున్నారు. హైడ్రా కూల్చివేతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అయితే, ఒక అడుగు ముందుకు వేసి ఏకంగా ఎదురుదాడి మొదలుపెట్టారు. హైడ్రా కేవలం తమ పార్టీ నేతల నిర్మాణాలనే లక్ష్యంగా చేసుకుంటోందని, కాంగ్రెస్ మంత్రులు, టీడీపీ అధినేత నిర్మాణాల జోలికిపోగలదా? అంటూ పస లేని వాదనను తెరపైకి తెచ్చే యత్నం చేశారు. తద్వారా ఒక స్వతంత్ర ప్రభుత్వ సంస్థ తీసుకుంటున్న నిర్ణయాలకు ఆటంకం కలిగించటమే కాకుండా వాటికి రాజకీయ రంగు పూసే ప్రయత్నం చేస్తున్నారు. తద్వారా తమ పార్టీ నేతలు అక్రమ నిర్మాణాలు చేపట్టారనే విషయాన్ని ఆయన పరోక్షంగా అంగీకరించారని భావించాల్సి వస్తోంది. హైడ్రా తీసుకుంటున్న చర్యలను సామాన్యులు స్వాగతిస్తుంటే.. బీఆర్ఎస్ నేతలు మాత్రం గుమ్మడికాయ దొంగ ఎవరంటే.. భుజాలు తడుముకున్నట్లుగా పొంతనలేని వాదనలు చేస్తున్నరు. ఒకవేళ, రేపోమాపో హైడ్రా గనక జన్వాడ ఫాంహౌస్‌ను కూల్చివేసే పరిస్థితే వస్తే, గత పదేళ్ల కాలంలో కేటీఆర్‌ను నమ్ముకొని చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములను కబ్జా చేసి కట్టుకున్న తమ భవనాల పరిస్థితి ఏమిటి? పార్టీ అధినేతే తన అక్రమ భూములను కాపాడుకోలేక పోతే ఇక తమ పరిస్థితి ఏమిటని మెజారిటీ నేతలు లోలోన మనోవేధన చెందుతున్నట్లు తెలుస్తోంది. ఇది హైదరాబాద్‌కే పరిమితం కాదని, రానున్న రోజుల్లో జిల్లా, మండల స్థాయి వరకు హైడ్రా చర్యలు తీసుకోనున్నదనే వార్తలతో క్షేత్రస్థాయిలోని గులాబీ శ్రేణుల్లో కలకలం నెలకొంది. ఇదే సమయంలో.. గత పదేళ్లుగా వీరు చేపట్టిన అక్రమ నిర్మాణాల గురించి ఫిర్యాదులు చేసీచేసీ విసిగిపోయిన సామాజిక కార్యకర్తలు, పర్యవరణ ప్రేమికులు.. మరోసారి ధైర్యంగా తమ ప్రాంతాల్లోని అక్రమ నిర్మాణాల మీద ఫిర్యాదులు చేసేందుకు సిద్ధమవుతున్నారు. గత ఎనిమిది నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం.. బీఆర్ఎస్ హయాంలో సాగిన పలు అక్రమాలను గుర్తించి, వెలుగులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తోంది. వీటిని రాజకీయకోణంలో చూస్తూ విపక్షాలు విమర్శలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం మాత్రం ధైర్యంగా ముందడుగు వేస్తోంది. మరీ ముఖ్యంగా తెలంగాణకు ప్రధాన ఆర్థిక కేంద్రంగా ఉన్న హైదరాబాద్ ప్రతిష్టకు మచ్చ తెచ్చే ఏ ప్రయత్నాన్నీ కాంగ్రెస్ సర్కారు ఉపేక్షించటం లేదు. డ్రగ్స్ మీద ఉక్కుపాదం, శాంతిభద్రతల వంటి అంశాలలో ఇప్పటికే ప్రభుత్వ చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. అటు.. గొర్రెల స్కామ్, కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతి, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలోనూ ప్రభుత్వ నిర్ణయాలు సామాన్యుల మన్ననలు అందుకున్నాయి. ఈ క్రమంలో అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్‌కు మరో గుర్తింపు తెచ్చేందుకు రాజధానిని ఆనుకుని మరో నగర నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టింది. స్కిల్ వర్సిటీ, స్పోర్ట్స్ హబ్, ఐటీ పార్కులు, హెల్త్ హబ్, ఏఐ ఆధారిత సంస్థలు ఈ కొత్త నగరంలో కొలువుదీరనున్న వేళ.. భాగ్యనగరపు భవితను దెబ్బతీసే ఏ చర్యనూ సహించకూడదనే ధోరణితో ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారు. ఈ సాహసోపేతమైన అడుగుల ద్వారా సీఎం రేవంత్ ఒక మార్కునైతే స్రుష్టించగలిగారని స్పష్టం చెప్పవచ్చు. అదేంటంటే.. నాయకుడి లేని సమాజాన్ని స్రుష్టించడమే నిజమైన లక్షణమని. ప్రస్తుతం సీఎం రేవంత్ అదే చేస్తున్నారని చెప్పకతప్పదు కదా.



**సత్తు మల్లేష్,**
**టీపీసీసీ ప్రధాన కార్యదర్శి**

## ఆర్ఓఆర్ 2024 చట్టం బిల్లుపై అవగాహన సదస్సు



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 24, (జనం సాక్షి )** : రంగారెడ్డి జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో ప్రస్తుత 2020 రెవెన్యూ (ఆర్ ఓ ఆర్) చట్టం వల్ల కలిగే ఇబ్బందులను తొలగించి రైతులకు ఉపయోగకరమైన చట్టాన్ని తీసుకొచ్చేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆర్ఓఆర్ 2024 చట్టం బిల్లుపై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ శశాంక, అదనపు కలెక్టర్ ప్రతీమా సింగ్ తో కలిసి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ , ధరణి ఛైర్మన్ కొందండ రెడ్డి, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, బార్ అసోసియేషన్ మెంబర్ కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఇంకా మెరుగైన భూ రికార్డుల విధానాన్ని తీసుకువచ్చేందుకు 2020 చట్టం స్థానంలో 2024 చట్టం తెచ్చే క్రమంలో భాగంగా మీ నుండి, రైతుల నుండి క్షేత్ర స్థాయిలో సూచనలు, సలహాలు తీసుకోవడం జరుగుతున్నదని అందుకే బహిరంగ చర్చను ఏర్పాటు చేసినట్లు తెలిపారు . ఈ సమావేశం ప్రారంభం ముందు చెవెళ్ళ ఆర్డీఓ సాయిరాం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నూతన ప్రతిపాదిత రైట్స్ ఆఫ్ రికార్డ్ (ఆర్ ఓ ఆర్ )చట్టంపై, 20 సెక్షన్లపై సమావేశానికి హాజరైన వారందరికీ వివరించారు. అంతేకాక 2020 ఆర్వోఆర్ చట్టం, 2024 ప్రతిపాదిత చట్టాల లోని తేడాలను సైతం వివరించారు. అనంతరం ధరణి ఛైర్మన్ కొందండ రెడ్డి మాట్లాడుతూ రైతుకు కలిగే ఇబ్బందులను పరిష్కరించే అవకాశం చట్టంలో ఉండాలని, అలాగే తప్పులు సవరించే అవకాశం చట్టం కల్పించాలని, 2020 లో ఏర్పాటు చేసిన చట్టంలో అప్పీళ్లకు అవకాశం లేదని ,కొత్త చట్టంలో వాటికి స్థానం కల్పించడం జరుగుతున్నదని, ఎక్కడైనా పొరపాటు జరిగితే సవరించే అవకాశం సైతం నూతన ప్రతిపాదిత చట్టంలో ఉందని, రానున్న అసెంబ్లీ, శాసనమండలి సమావేశాలలో కొత్త చట్టాన్ని ప్రవేశపెట్టి అమలులోకి తీసుకొచ్చేందుకు అవకాశం ఉందని ఆయన తెలిపారు. ప్రస్తుతం వేల సంఖ్యలో బోగస్ పాస్ పుస్తకాలు ఉన్నాయని ,పాసు పుస్తకాలు ఉన్నవాళ్లకి భూములు లేవని ,ఇలాంటివన్ని తొలగించి పారదర్శక చట్టాన్ని తీసుకువచ్చేందుకు చేస్తున్న ప్రయత్నంలో భాంగా నూతన రెవెన్యూ చట్టంపై మన జిల్లా వ్యాప్తంగా అభిప్రాయాలను సేకరించి కొత్త చట్టం తెచ్చేందుకు కృషి చేయడం జరుగుతున్నదని, కొత్త చట్టం పట్ల చాలామంది అభినందిస్తున్నారని, మార్పులు ,చేర్పులు సూచిస్తున్నారని తెలిపారు.

## భారతదేశ వీరత్వాన్ని చాటి చెప్పిన శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్

### చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి



**మోమిన్ పేట ఆగస్టు 25( జనం సాక్షి)** : భారతదేశ వీరత్వాన్ని తాటిచెప్పిన మహెూన్నత వ్యక్తి శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వికారాబాద్ నియోజకవర్గంలోని మోమిన్ పేట్ మండల పరిధిలోని మేకవనం పల్లి గ్రామంలో శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు మాట్లాడుతూ ప్రతి యువకుడు వీర శివాజీ లాగా ధైర్యసహాతాలతో ముందుకు సాగి సమాజాభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి , మోమిన్ పెట్ బీజేపీ మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ సంగారెడ్డి ,మోమిన్ పేట్ట్ మండల మాజీ సర్పంచ్ లు ,మాజీ ఎంపీటీసీ లు గోవర్ధన్ రెడ్డి శరణారెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సాయి చరణ్ రెడ్డి బీజేవైఎం మండల అధ్యక్షుడు ఆశి రెడ్డి బీజేవైఎం జిల్లా ఆర్టిఏ నెంబర్ రఘునాథ్ రెడ్డి నరసింహారెడ్డి భారీ సంఖ్యలో గ్రామ యువజన సంఘం యువకులు ,బీజేపీ యువ మోర్చా నాయకులు ఆశిరెడ్డి ,మాజీ బీజేపీ మండల అధ్యక్షులు బుజంగా రెడ్డి ,విగ్రహానికి స్థల దాత రామచంద్ర రెడ్డి ,వెంకట్ రెడ్డి ,గ్రామ యువ యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు. ముందుగా బూరుగుపల్లి గ్రామం నుండి మేక వనం పల్లి శివాజీ విగ్రహం వరకు భారీ స్థాయిలో బీజేవైఎం అధ్యక్షుడు ఆశి రెడ్డి బీజేవైఎం ఆర్టిఏ కమిటీ సభ్యుడు రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేవైఎం కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డిని ఘన స్వాగతం పలికారు బిజెపి బీజేవైఎం కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మండల బీజేవైఎం అధ్యక్షుడు ఆశి రెడ్డి పులస తన సొంత ఖర్చులతో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూల తోరణాలు పుష్పగుట్ల అలంకరణ చేయించారు మొత్తం తన సొంత ఖర్చులతో చేయించడం పట్ల పలువురు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు.

## మెదక్‌లో మెట్టు పర్యటన

**హైదరాబాద్ (జనంసాక్షి) :** మెదక్ పట్టణంలోని చేపల ఉత్పత్తి కేంద్రాన్ని 'తెలంగాణ ఫిషరీస్ కో-ఆపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్ చైర్మన్' మెట్టు సాయికుమార్ సందర్శించారు. వారితో పాటుగా జిల్లా మత్స్యశాఖ అధికారి మల్లేశం, జిల్లా మత్స్యకార సహకార సంఘాల ఉప అధ్యక్షులు దుర్గేష్ , ప్రధాన కార్యదర్శి దేవేందర్, సభ్యులు పాల్గొన్నారు. ఉత్పత్తి కేంద్రంలో 46 ఫాండ్స్ వాడుకంలో ఉండగా మిగితా 60 ఫాండ్స్‌ని కూడా వాడుకలోకి తీసుకొచ్చి పునరుద్దరణ చేస్తామని ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ హామీ ఇచ్చారు.

